క్లుప్తంగా

నేడు మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

బేతంచెర్ల: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. ఉదయం కొలుములపల్లె, ముద్దవరం, ముసలాయిచెర్వు గ్రామాల్లో మంత్రి పర్యటిస్తారన్నారు. అదేవిధంగా సాయంత్రం బలపాలపల్లె, మర్రికుంట, ఎం.పేండేకల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో

కొలిమిగుండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కోటపాడు, కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల, యర్రగుడి, హనుమంతుగుండం, నాగిశెట్టిపల్లె గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ఉసేన్‌స్వామి ఉరుసు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరులో వెలసిన ఉసేన్‌స్వామి దర్గాలో గురువారం ఉరుసు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది జరిగిన ఉరుసుకు జిల్లాతోపాటు కర్నూలు, వైఎస్సార్, అనంతపురం జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో చేరుకోవడంతో దర్గా కిటకిటలాడింది. జెండాలు, పూలదట్టీలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామికి అలంకరించారు. భక్తులు ఫాతెహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కమలాపురం దర్గాలో కాటసాని ఫాతెహాలు

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్ కడప జిల్లాలోని కమలాపురంలో వెలసిన హాజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రీ, శ్రీ హాజరత్ దస్తగిరి షాఖాద్రీ, శ్రీ హాజరత్ మౌలానా మౌల్వీ ఖాదర్‌మోహిత్ షా ఖాద్రీ, శ్రీ హాజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రీ ఖుద్దస సిర్రహుమ్ ఉర్సు (దర్గా ఏ గఫారియా స్వామి) కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షాఖాద్రీ ఉపపీఠాధిపతి ఫైజుల్ దస్తగిర్‌షా ఖాద్రీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ సాహెబ్ ఎమ్మెల్యే కాటసానికి ఘనస్వాగతం పలికారు.

బూత్ కన్వీనర్ల పాత్ర కీలకం


మాట్లాడుతున్న పోస్టు పసాద్

డోన్: ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు కీలకపాత్ర పోషించాల్సి ఉందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో బూత్ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు సూచనలు చేశారు. నాయకులు దినేష్‌గౌడ్, కురుకుంద హరి, ఆర్‌ఈ రాజవర్ధన్, జాకీర్‌హుసేన్, రమణ, సాధిక్, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగాభరణ ప్రతిష్ఠ

కోవెలకుంట్ల: మండలంలోని వెలగటూరు గ్రామంలో వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో నాగాభరణ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రూ. 1.50 లక్షలతో శివలింగానికి నాగాభరణ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ఆయా కాలనీలకు చెందిన భక్తులు ఆలయాన్ని చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

భర్త, అత్తపై కేసు నమోదు

కోవెలకుంట్ల: ఇద్దరిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వరప్రసాద్ తెలిపారు. గురువారం ఎస్‌ఐ అందించిన సమాచారం మేరకు.. కోవెలకుంట్లకు చెందిన శ్రీనిధి అలియాస్ నాగజ్యోతిని అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన తేజ్‌కుమార్‌తో 2019తో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు సంతానం. కొన్ని రోజుల నుంచి అదనపుకట్నం కోసం నాగజ్యోతిని భర్త, అత్త చంద్రకళ వేధిస్తుండటంతో పుట్టింటికి వచ్చిన ఆమె పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇరువురిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మిర్చికి నిప్పు

అవుకు: సుంకేసుల గ్రామంలో పొలంలో ఆరబోసిన మిర్చికి గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అగ్నికి ఆహుతైంది. పది ఎకరాల్లో సాగు చేసిన మిర్చి కాలిపోయినట్లు బాధిత రైతులు కమ్మరి కిట్టయ్య ఆచారి, కమ్మరి విశ్వరూప ఆచారి తెలిపారు. సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.18 లక్షల ఆదాయం

బనగానపల్లెరూరల్: నందవరంలోని చౌడేశ్వరిదేవి ఆలయానికి హుండీ కానుకల ద్వారా రూ.18.34లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు చెప్పారు. నగదుతో పాటు 14.40 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి ఉన్నట్లు చెప్పారు.

కోట్ల, కేఈ ఏకమైనా...ఏమీ చేయలేరు!

- అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాం
- అభివృద్ధికే ప్రజల మద్దతు
- మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి


చనుగొండ్ల గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ రూరల్ : కోట్ల, కేఈ కుటుంబాలు ఏకమైనా ఏమీ చేయలేరని, వైఎస్సార్‌సీపీ గెలుపును ఏ మాత్రం ఆపలేరని ఆర్థిక మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చనుగొండ్ల, తాడూరు, ఇందిరాంపల్లి గ్రామాలలో గురువారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధికే ప్రజల మద్దతు ఉందని, అత్యధిక మెజార్టీతో గెలువబోతున్నామని స్పష్టం చేశారు. కోట్ల, కేయీ కుటుంబాలు గొప్పలు చెప్పుకోడం తప్పా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ మాయ మాటలతో మభ్యపెట్టేందుకు మళ్లీ వస్తున్నారని, ఓటుతో మరోమారు గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కోట్ల తనను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం అంటున్నారని... గతంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. డోన్‌పై అంత అభిమానం ఉన్నప్పుడు పదిహేనుళ్లు ఎందుకు వదలి వెళ్లారని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే వైఎస్సార్ సీపీదేనని... ప్రజలకు సౌకర్యాలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు మంచి చదువులు కల్పించామన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేయించామని, గుండాల చెన్నకేశ స్వామి ఆలయం రూపురేఖలు మార్చేశామన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు కొత్తకోట గ్రామం వద్ద డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా ప్రతి గ్రామంలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన 50 టీడీపీ కుటుంబాలు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ తిరుమల్‌రెడ్డి, నాయకులు సోమేష్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్ కుమార్‌యాదవ్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, సర్పంచ్‌లు బంగారు జయచంద్ర, కేశవరామయ్య, ఎంపీటీసీ తపాల మద్దిలేటి, నాయకులు వెంకోబరావు, దేవేంద్ర, హరిత్, తదితరులు పాల్గొన్నారు.

పేదల తలరాతలు మార్చే ఎన్నికలు

- మంచిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి
- ఐదు గ్రామాల్లో ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో ఎంపీ పోచా

కోవెలకుంట్ల: 2024 సార్వత్రిక ఎన్నికలు పేదల తలరాతలు మార్చేవని, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షాన పోరాటం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. కోవెలకుంట్ల మండలంలోని అమడాల, సౌదరదిన్నె, గుంజలపాడు, పొట్టిపాడు, కంపమల్ల గ్రామాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శులు అమడాల శంకరయ్య, వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అమడాల భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, సేనారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలమద్దిలేటి, మధుసూదన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఎల్వీ సుధాకర్‌రెడ్డి తదితరులతో కలిసి వారు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతనిచ్చి పరిపాలన కొనసాగించిందన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. అన్ని వసతులతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చి పేదలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని సమాజికవర్గాలకు న్యాయం చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సహదేవరెడ్డి, పోతం రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, నడిపెన్న, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గజ్జెలరెడ్డి, రాంశంకర్ రెడ్డి, పుల్లారెడ్డి, కొండయ్య, చంద్ర ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఓబులాపురం గ్రామస్తులు


మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఓబులాపురం గ్రామం టీడీపీ నాయకులు


వైఎస్సార్ సీపీలో చేరిన 12వ వార్డు టీడీపీ నాయకులతో మంత్రి


మంత్రి సమక్షంలో చేరిన పట్టణ టీడీపీ నాయకులు

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీలోకి చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సుధాకర్‌యాదవ్, రమణయాదవ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎన్నికల ప్రచార నిమిత్తం ఓబులాపురం గ్రామానికి వచ్చిన మంత్రి బుగ్గన సమక్షంలో వారు వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్నారు. బి.రామచంద్రుడు, పెద్దవలి, జీ.మధు, టైలర్ వెంకట్రాముడు, సలీంద్ర రాముడు, ఏఈ.ప్రభాకర్, బి.సంజీవ, పేయింటర్ షేక్షా, అడవి రాముడు, మద్దిలేటి తదితరులతో పాటు మరో 30కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి.

వైఎస్సార్‌సీపీలో చేరిన 12వ వార్డు వాసులు..

డోన్ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన హుసేన్, మహబూబ్ బాషా, మున్నా, బషీర్, ఫక్రుద్దీన్, ముక్తార్, బాషా, చాంద్ బాషా, పెద్దయ్య, మహేష్ పాటు మరో 40 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరాయి. మంత్రి స్థానిక స్వగృహంలో వారికి బుగ్గన వైఎస్సార్ సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా పట్టణానికి చెందిన మరో 10కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు సోమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


ఎన్నికల ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె : ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ కోరారు. గురువారం సాయంత్రం మండలంలోని యనకండ్లలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. కాటసాని జయమ్మకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేశారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, టీసీ మహేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వడ్డె సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట


అంబాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో గ్రామ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి వెంకటేశ్వర్లు, నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను వారు కోరారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,లక్ష్మిరెడ్డి, గూని నాగరాజు, తిరుమలేశ్వర్‌రెడ్డి, వెంకిరెడ్డి, దాసరి మద్దయ్య, గంగాధర్‌రావు, యామన్న, మాధవస్వామి, తిమ్మరాజు, రామ్ మోహన్ రెడ్డి, శేఖరయ్య, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి


ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో పల్లెల రూపురేఖలు మారిపోయాయని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బెలుం గ్రామంలో జెడ్పీ చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి,ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. బెలుం గుహల నుంచి బెలుం శింగవరం రోడ్డు వరకు రూ.1.27 కోట్లతో బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. రూ.50 లక్షలు జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌లు ఇచ్చేందుకు నిధులు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ పూర్తి కాగానే పనులు మొదలు అవుతాయని జెడ్పీ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాచం మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, నాయకులు బాచం వెంకటసుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, దస్తగిరి, శివ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలయ్య, సుబ్బరాయుడు, దానమయ్య, కొండయ్య, సుబ్బయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరిరోజు 13 నామినేషన్లు

డోన్ టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్లకు చివరి రోజైన గురువారం 13 పత్రాలు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వర రెడ్డి తెలిపారు. మే 13న సార్వత్రిక ఎన్నికల్లో డోన్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చెసేందుకు ఇప్పటి వరకు 23 మంది రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 33 నామినేషన్ సెట్లను సమర్పించారన్నారు. స్క్రూటీ్ని చేసి తుది జాబితా శుక్రవారం సిద్ధం చేస్తామన్నారు.

బనగానపల్లెలో 42 నామినేషన్లు..

బనగానపల్లె: బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి మొత్తం 42 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్వో కామేశ్వరరావు తెలిపారు. ఈనెల 26న పరిశీలన 29న ఉపసంహరణ ఉంటుందని ఆర్వో తెలిపారు.

డ్రైవర్ మృతి

డోన్ టౌన్ : పట్టణంలోని కొండపేటకు చెందిన లారీ డ్రైవర్ చుక్కబొట్టు శ్రీనివాసులు(70)గురువారం మృతి చెందారు. గతంలో ఈయన సీఐటీయూ మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. సీఐటీయూ అధ్యక్ష,కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, శివరామ్ తదితరులు శ్రీనివాసులు మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటంబ సభ్యులు తెలిపారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

డోన్ టౌన్: నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35 రోజుల పాటు ఉచిత భోజన వసతి సౌకర్యాలతో బెంగళూరులో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై, 18 నుండి 28 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ట్యాలీ, జీఎస్టీ, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్ తదితర విభాగంలో శిక్షణ శిక్షణ అనంతరం కనీసం రూ.15వేల జీతంతో వంద శాతం ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రభుత్వ కొలువులు


సమావేశంలో మాట్లాడుతున్న కాటసాని ఓబులరెడ్డి

కోవెలకుంట్ల: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వివిధ శాఖల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, కాటసాని ఓబులరెడ్డి అన్నారు. గురువారం పట్టణ శివారులోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాలులో కోవెలకుంట్ల పట్టణ యువకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి 1.24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వ పరం చేయడమే కాకుండా విద్యా, వైద్యరంగాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేశారన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్నతో అన్ని వర్గాలకు మేలు


పథకాలను వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్: పేద, మధ్యతరగతి జీవన ప్రమాణాలు వైఎస్సార్‌సీపీ పాలనలోనే మెరుగుపడ్డాయని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. పట్టణంలోని తారకరామనగర్‌లో కౌన్సిలర్లు వెంకట్రాముడు, సుంకన్నలతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని.. మరోసారి ఆశీర్వదిస్తే మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళల ఆర్థికాభివృద్ధి

డోన్: వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికాభ్యిద్ధి సాధించారని ఆ పార్టీ మహిళా కౌన్సిలర్లు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్‌తో కలిసి పట్టణంలోని 20వ వార్డులో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. మరింత మేలు జరగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కురుకుంద పద్మావతి, మిట్టా ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ, మౌలాబీ, మాబున్ని, పాలుట్ల మీనాక్షి, శివలక్ష్మి, సుకన్య, సువర్ణ, మేకల విమల, బుర్రు రమాదేవి, బోయ సుమలత సురేష్ పాల్గొన్నారు.


20వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దిల్కెబాషా

కోవెలకుంట్ల: ప్రతి కుటుంబానికి మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించి మరోమారు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని మండల కో ఆప్షన్‌మెంబర్ దిల్కెబాషా ప్రజలను కోరారు. గురువారం కోవెలకుంట్ల పట్టణంలోని బసిరెడ్డి బావివీధి, మెయిన్‌రోడ్, డాక్టర్ నరసింహారెడ్డి వీధి తదితర ప్రాంతాల్లో టైలర్ల సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టైలర్ల సంఘం నాయకులు ఉసేని, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, ఈశ్వరయ్య, బాషా, రాముడు, రామయ్య, విష్ణు, సజ్జాద్, రహీం, మస్తాన్, రహంతుల్లా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను ఆదరించండి


ఇంటింటి ప్రచారం చేస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనను మరోమారు ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం అవుకు పట్టణంలోని పలు వీధుల్లో ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా ప్రణవ్ నాథ్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు చల్లా అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి


ప్యాపిలిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి : వైఎస్సార్‌సీపీతోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, నాయకులు రాజా మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిన్న సుంకయ్య పేర్కొన్నారు. ప్యాపిలి పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం అమలు చేస్తున సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వారు ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మస్తాన్‌ఖాన్, రజనీరెడ్డి,జింకల ప్రతాప్,వెంకటేష్,విశ్వనాథ్,సంజీవరెడ్డి,సోమశేఖర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ


ఆర్వోతో మాట్లాడుతున్న హిమాన్షు త్రివేది

డోన్ టౌన్: ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అబ్జర్వర్ హిమాన్షు త్రివేది అన్నారు. గురువారం డోన్‌లో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి రిటర్నింగ్ అధికారి మహేశ్వర రెడ్డితో మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సబ్ డివిజన్ పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేయాలన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన హుస్సేనాపురం గ్రామస్తులతో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె: అవుకు మండలం సుంకేసులలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. వాల్మీకి సమాజిక వర్గానికి చెందిన వంద కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో టీడీపీ నాయకులు సురేంద్ర, మధుసూదన్, సుబ్రహ్మణ్యం, రామసురేంద్ర, రామభూపాల్, రమేష్, మదనశేఖర్, మద్దిలేటిస్వామి, నాగరాజు, రామ్మోహన్, నాగేంద్ర, దస్తగిరి, నాయుడు, నారాయణ, సుబ్బరామయ్య, మద్దిలేటి, రవీంద్ర, తలారి రఘు, చిన్న పుల్లయ్య, కార్తీక్, రామసుబ్బయ్య తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరనంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సహాయ సహకారాలతో బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డామన్నారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు.

హుసేనాపురం గ్రామస్తులు...

బనగానపల్లె రూరల్ : మండలంలోని హుస్సేనాపురంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు గురువారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎర్రగుడి మాబు, నబీసా, బుజ్జి, ఉస్సేన్, ఆకుల ఉసేన్‌వలి, మహబూబ్‌బాషా, మహబూబ్ వలి, కమల్, మాబుసా, జాకీర్, మున్న,షేక్ ఉస్సేన్‌వలి, బాషా, ఇదుర్‌బి, సమీరా, ఫాతీమాబి, భాను, మహబూబుబీ, మాబీ, ఉస్సేన్‌బీ తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలు


ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సుంకేసుల గ్రామస్తులు

50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

కోవెలకుంట్ల: మండలంలోని సౌదరదిన్నెలో 50 కుటుంబాలు టీడీపీని వీడి గురువారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన పెరిశెట్టి హరికృష్ణ, పెరిశెట్టి జయకిషోర్, పేరుసోమల ఉసేన్‌వలి, ఇమాం ఉసేన్, ఏరాశి పుల్లారెడ్డి, ఏరాశి రామచంద్రారెడ్డి, అల్లూరి బాబు, అల్లూరి దొరబాబు, చిన్నబాబు, బాదుల్లా, నరిసింహారెడ్డి, మదుషావలి, సురేష్ తోపాటు మరో 37 కుటుంబాలు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.